

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 23 మే 2024 9 పేజీలు


# అన్నదాతలు నాసిరకం విత్తనాలతో జాగ్రత్త.!

- పక్క రాష్ట్రాల నుంచి దిగుమతి
- పంటల సాగులో విత్తన ఎంపిక కీలకం
- వానాకాలం సీజన్లో 'నకిలీ'ల బెడద





సూర్య కాల్వ శ్రీరాంపూర్

అన్నదాతలు వానకాలం సాగుకు సమాయుత్తమవుతున్నారు సాగులో ప్రధానంగా విత్తన ఎంపిక కీలకం. రాష్ట్రంలో వానకాలం సీజన్ కు మళ్ళీ నారిసిరకం విత్తనాల బెడద మొదలైంది. రైతులను మోసగించి పలువురు వ్యాపారులు తక్కువ ధర, అధిక దిగుబడి త్వరగా పంట చేతికందుతుందని నమ్మిస్తూ నకిలీ విత్తనాలను అంటగడుతుంటారు. వీటిని కట్టడి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దాడులు, తనిఖీలు నిర్వహిస్తున్న వ్యాపారుల దందా ఆగడం లేదు ప్రతి ఏడాది ఎక్కడో ఒకచోట నకిలీ విత్తనాలు విక్రయించి పంటలు చేతికి రాక ఆందోళన చెందుతున్న సంఘటనలను చూస్తూనే ఉంటాం. ఈ ఏడాది ఇప్పటికే 12 మంది వ్యాపారులపై అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు సమాచారం. అధికారులు దాడులు నిర్వహించినప్పటికీ అక్రమ వ్యాపారులు రైతులను మోసపుచ్చడం పరిపాటిగా మారింది.

2 లో

### పంటల బీమా..

## రైతులకు ధీమా..

- ఫసల్ బీమాపై విస్తృతంగా అవగాహన కల్పించాలి
- జాగ్రత్తగా పంటల వివరాలను నమోదు చేయాలి
- వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలి
- అధికారులు బాధ్యత యుతంగా పని చేయాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

2 లో

సూర్య కరీంనగర్ ప్రతినిధి



### మానేరులో ఇసుక తవ్వకాలపై

## ఎన్‌జిటీ కోర్టు సంచలన తీర్పు

- మైనింగ్ ఇరిగేషన్ శాఖలకు రూ 25 కోట్ల చొప్పున జరిమానా
- ఆనాడే వెలువరించిన సూర్య దినపత్రిక
- ఫలించిన పరిరక్షణ సమితి పోరాటం
- హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు

సూర్య కాల్వ శ్రీరాంపూర్

మానేరు నదిలో ఇసుక తవ్వకాలపై చెన్నై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సౌత్ బెంచ్ (ఎన్ జి టి) కోర్టు సంచలన తీర్పునిచ్చింది. గతంలో క్వారీలను రద్దు చేయాలని పలుమార్లు కోరిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు. భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని ఓవర్లోడుతో రహదారులు ధ్వంసం అవుతున్నాయని, దుమ్ము ధూళితో ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని ఇసుక లారీలతో ప్రమాదాలు జరుగుతున్నాయని క్వారీలను రద్దు చేయాలని మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అనేకమార్లు ఆందోళనలు (మిగతా 2లో)





## అక్రమ మైనింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- అక్రమ ఇసుక రవాణా మైనింగ్ పై 7995070699 కు సమాచారం అందించాలి

2 లో



# అన్నదాతలు నాసిరకం విత్తనాలతో జాగ్రత్త.!

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రాష్ట్రంలో వానాకాలం సీజన్ ప్రారంభమైంది. మండలంలో సుమారుగా 35, 542 ఎకరాల్లో రైతులు వివిధ పంటలను సాగు చేస్తుంటారు. ప్రధానంగా వానకాలం వరి, పత్తి, పప్పు దినుసులు, మిరప, పసుపు, కూరగాయలు తదితర పంటలను సాగు చేస్తారు. ఇందులో ప్రధానంగా పత్తి, మిరప హైబ్రిడ్ రకాలను సాగు చేస్తున్నారు. ఈ ఏడాది జూన్ 1 నుంచే సీజన్ ప్రారంభం కానుండగా విత్తనాల సేకరణలో రైతులు నిమగ్నమయ్యారు. ప్రభుత్వపరంగా విత్తనాల విక్రయాలు జరగడం లేదు దీంతో రైతులకు పేరుగాంచిన కంపెనీల విత్తనాలను తక్కువ ధరకే ఇస్తామని గ్రామాల్లోకి తెచ్చి అందిస్తామని నమ్మిస్తూ వ్యాపారులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నారు. కొందరు ఏజెంట్లను పెట్టుకొని అక్రమంగా అమ్మకాలు సాగిస్తున్నారు. మార్కెట్ రేట్ కంటే రెండు, మూడు వందలు తక్కువకే వీటిని ఇస్తుండటంతో రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. కానీ వాటికి రసీదు ఇవ్వడం లేదని కొందరు రైతులు పేర్కొంటున్నారు.

**పక్క రాష్ట్రాల నుంచి.**

తెలంగాణ రాష్ట్రానికి పక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర, చత్తీస్ ఘడ్ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుంచి నకిలీ విత్తనాలను రాష్ట్రంలోకి అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం. సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసిన వ్యాపారులు అనేక విధాలుగా తీసుకొస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు, కర్నూల్, కృష్ణ, ప్రకాశం తదితర జిల్లాల నుంచి వస్తున్న విత్తనాలను కొన్ని జిల్లాలకు అక్రమ వ్యాపారులు తరలిస్తున్నట్లు సమాచారం. మిగతా రాష్ట్రాల నుండి రైళ్ల ద్వారానే రవాణా అవుతున్నట్లు తెలిసింది.

**అందమైన కవర్లలో ప్యాకేజీ.**

వివిధ రాష్ట్రాల నుండి సేకరించిన నకిలీ విత్తనాలను జెన్నింగ్ మిల్లుల నుంచి తెచ్చిన పత్తి గింజలు ,మార్కెట్లో కొనుగోలు చేసిన మొక్కజొన్నలు, పాడి పరిశ్రమ నుంచి తెచ్చిన మిరప గింజలు ఇతరత్రా సాధారణ పద్ధతుల్లో సేకరించిన విత్తనాలను విత్తన శుద్ధి మందులను పట్టించి అందమైన కవర్లు, డబ్బాల్లో నింపి ప్రముఖ కంపెనీల పేరిట లేదా కొత్త విత్తనాలు అని రైతులకు అంటగడుతున్నారు. నకిలీ బస్తాలు ప్యాకెట్లపై పూర్తి వివరాలు లేబుల్ రూపంలో ఉండాలి. నకిలీ విత్తనాలకు ఈ వివరాలతో పాటు ప్లాట్ నెంబర్ కూడా ఉండటం లేదు. మొక్కజొన్న ,పత్తి ,వరి నకిలీ విత్తనాలు బెడద ఎక్కువగా ఉంటుంది. వీటిలో నాణ్యమైన విత్తనాల ధర ఎక్కువగా ఉండటంతో అక్రమార్కులు తక్కువ ధరకు ఇస్తామంటూ నకిలీ విత్తనాలను అంటగడుతున్నారు. ప్రముఖ విత్తన కంపెనీలు పక్కాగా నాణ్యత పరీక్షలు నిర్వహించిన తర్వాతే మార్కెట్లోకి విత్తనాలను విడుదల చేస్తాయి. అయితే ఈ పరీక్షల్లో విఫలమైన విత్తనాలను కొందరు వ్యాపారులు సేకరించి ఏదో ఒక బాండు పేరుతో రైతులకు అంటగడుతుంటారు. విత్తనాల ఎంపికలో రైతులు అప్రమత్తంగా ఉండాలి.

## లైసెన్స్ కలిగి ఉన్న డీలర్ల వద్ద కొనుగోలు చేయాలి.

**-నాగార్జున,మండల వ్యవసాయ అధికారి.**



రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు ప్రభుత్వ, వ్యవసాయ శాఖ అనుమతితో లైసెన్స్ కలిగి ఉన్న డీలర్ల వద్ద కొనుగోలు చేయాలి. తప్పనిసరిగా రసీదు తీసుకోవాలి పంట కోతలు పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలి. డీలర్ సంతకం, విత్తన రకం పేరు లాట్ నెంబర్ ఉండేటట్లు చూసుకోవాలి. నకిలీ విత్తనాలు చాలా వరకు మొలకెత్తవు. మొలకెత్తిన పంట ఎదుగుదల ఉండదు, చీడపీడలను తట్టుకోదు. విత్తనాలు నాటిన తర్వాత పది రోజుల తర్వాతనే గుర్తించగలుగుతాము. విత్తనాలు నకిలీవైతే డీలర్ నుంచి పరిహారం పొందవచ్చు. ఈ ఏడాది నకిలీ విత్తనాలను విక్రయించే 12 మందిని గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా క్రిమినల్ కేసులు నమోదు చేసాము. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవు.

# మానేరులో ఇసుక తవ్వకాలపై ఎన్ జి టీ కోర్టు సంచలన తీర్పు

*(మొదటి పేజీ తరువాయి)*

నిర్వహించిన విషయం తెలిసిందే. అప్పటి ప్రభుత్వానికి పలుమార్లు ప్రాంత రైతులు ప్రజలు మొరపెట్టుకున్న వినకపోవడంతో మానేరు పరిరక్షణ సమితి సభ్యులు చెన్నై ఎన్ జి టి కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. పర్యావరణ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు చేపట్టడం తప్పు అని స్పష్టం చేస్తూ ఇసుక తవ్వకాలను నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ ఇసుక రవాణా కొనసాగించడాన్ని కోర్టు తీవ్రంగా తప్పు పట్టింది. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన మైనింగ్ ఇరిగేషన్ శాఖలకు రూ 25 కోట్ల చొప్పున జరిమానా విదిస్తూ మంగళవారం తీర్పును వెలువరించింది.



**ఫలించిన మానేరు పరిరక్షణ సమితి పోరాటం.**

మానేరు నదిలో ఇసుక తవ్వకాలను నిలిపివేయాలని పలుమార్లు స్థానిక జిల్లా అధికారులకు వినతులు చేసిన పట్టించుకో కపోవడంతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు మెట్లు ఎక్కిన పరిరక్షణ సమితి పోరాటం ఫలించింది. పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేట్ క్వారీతోపాటు మరో మూడు క్వారీలకు కేంద్ర వాతావరణ శాఖ అనుమతులు లేవని ఎన్జీటీ చెన్నై కోర్టు స్టే ఇచ్చి ఇసుక తవ్వకాలు ఇసుక రవాణాను నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వ అధికారుల తప్పుడు సమాచారంతో లక్షలాది క్యూబిక్‌లా ఇసుక రవాణాను తరలిస్తూ కోట్లాది రూపాయల ఆదాయం ప్రభుత్వ సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు మిన్నకుండి పోవడంతో ఇసుక రీచ్ ల తీరును క్షుణ్ణంగా పరిశీలించిన మడక గ్రామస్తులు కరుణాకర్ రెడ్డి, బిజెపి నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డిలు అక్రమ ఇసుక రవాణా పై చెన్నై కోర్టులో (123/2022) లో కేస్ ఫైల్ చేశారు. మూడు నెలలు వాద ప్రతివాదనలు విన్న ఎన్జీటీ కోర్టు 2022 డిసెంబర్ 22 వరకు తాత్కాలిక ఆదేశాలిస్తూ ఇసుక రవాణాను నిలిపివేయాలని స్టే అమ లు చేసింది. అదే కోర్టు 2023 జనవరి 22న మళ్లీ స్టేను పొడిగిస్తూ తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవ రకు చేను పొడిగించింది తవ్వి నిల్వ పోసిన ఇసుక కూడా వర్తిస్తుందని నిల్వ ఇసుక రవాణాకు ఎలాంటి అనుమతి లేదని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇదేచ్ఛగా కోర్టు తీర్పు ను బేకాతర్ గా ఇసుకను రవాణా చేశారు.

**మానేరు నదిపై 24 క్వారీలకు అనుమతులు.**

మానేరు నదిపై చెక్ డ్యాముల నిర్మాణం చేశామని నీటి నిల్వల కోసం ఇసుక పూడికకు డిస్టిక్ లెవెల్ సౌండ్ కమిటీ చైర్మన్ అప్పటి కలెక్టర్ 2022 ఏప్రిల్ మాసంలో మానేరుపై 24 క్వారీలకు అనుమతులు జారీ చేశారు. అయితే ఇసుక తీయడానికి వాతావరణ శాఖ అనుమతులు తప్పనిసరి అందుకు కేంద్ర ప్రభుత్వ వాతావరణ శాఖ ప్రత్యేకమైన గైడెన్స్ ఏర్పాటు చేశారు. దానికి అనుకూలంగా తెలంగాణ ప్రభుత్వం 2014లో స్టేట్ మైనింగ్ రూల్స్ పేరిట గైడెన్స్ ఏర్పాటు చేసింది ఆ కమిటీలో జిల్లా కలెక్టర్ చైర్మన్గా మైనింగ్ తదితర శాఖలతో డిస్టిక్ లెవెల్ స్టాండ్ కమిటీని ఏర్పాటు చేసింది ఇసుక తీసే విషయంలో కేంద్ర రాష్ట్ర నిబంధనల మేరకే జరగాలి అందుకు విరుద్ధంగా ఇసుకతీత జరిగినట్లు ఇసుక అక్రమ రవాణాగా భావించబడితే చట్టప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆ రోజే ప్రభుత్వ నిబంధనలు చెబుతున్నాయి.

**మైనింగ్ ఇరిగేషన్ శాఖలకు 25 కోట్ల చొప్పున జరిమనా**

మానేరు నదిలో ఇసుక తవ్వకాలపై చెన్నై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సౌత్ బెంచ్ ఎన్ జి టి కోర్టు మైనింగ్ ఇరిగేషన్ శాఖలకు రూపాయలు 25 కోట్ల చొప్పున జరినామా విధిస్తూ మంగళవారం తీర్పును వెలువరించింది. ఈ జరినామాను మూడు నెలల్లోగా గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డుకు చెల్లించాలని ఆదేశించింది. పెద్దపల్లి కరీంనగర్ జయశంకర్ జిల్లాల మీదుగా ప్రవహిస్తున్న మానేరు నదిలో ఇసుక తవ్వకాలు జరపడం చట్ట విరుద్ధమని పర్యావరణ విధ్వాన్సానికి కారణమవుతుందని పర్యావరణ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నారంటూ మానేరు పరిరక్షణ సమితికి చెందిన వారితో పాటు ఇతరులు సుమారు ఐదు పిటిషన్లను ఎన్జీటీ కోర్టులో దాఖలు చేశారు. వీటిపై గతంలో రెండుసార్లు స్టే ఇస్తూ ఇసుక రవాణాను నిలిపివేయాలని తీర్పు ను ఇచ్చినప్పటికీ క్వారీ ల నిర్వాహకులు బే ఖాదర్ గా ఇసుక రవాణాను ఇదేచ్చాగా కొనసా గించారు. వీటిపై విచారించిన ఎన్జీటీ చెన్నై సౌత్ బెంచ్ మూడు నెలల క్రితమే తీర్పును రిజర్వ్ చేసింది. మంగళవారం ఆ తీర్పును వెలువ రించింది కాగా మానేరు నదిపై నిర్మిస్తున్న చెక్ డ్యాముల్లో ఇసుక నిల్వలు ఉన్నాయని వాటిని తొలగించాల్సి ఉంటుందని సంబంధిత అది. కారుల కమిటీ గత ప్రభుత్వాయాంలో నివేదిక సమర్పించింది.

**మానేరు ఇసుక రవాణాపై గతంలో సూర్య కథనాలు.**

మానేరులో అక్రమంగా ఇసుక తవ్వకాలు చేస్తూ రవాణా కొనసాగిస్తున్నారని గతంలో సూర్య దినపత్రిక పలు కథనాలు రాసింది. పర్యావరణ అనుమతులు లేకుండా, పగలు రాత్రి అని తేడా లేకుండా ఇసుక రవాణా చేస్తూ కోట్లాది రూపాయల ప్రభుత్వ సొమ్మును దోచుకుంటు న్నారని అధికారులు దృష్టి సారించి కట్టడి చేయాలని కోరింది. అక్రమంగా హద్దు పద్దు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ఇక్కడి రీచ్ లకు భారీ జరిమానా తప్పదని గతంలో సూర్య పత్రికలో ప్రచురించిన విషయం తెలిసిందే. నిత్యం ఇసుక రవాణా తో ఇబ్బందులు పడుతున్నామని ప్రమాదాల గురవు తున్నామని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ పలుమార్లు ఇసుక రవాణా నిలిపివేయాలని ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన విజయం విధితమే ఎట్టకేలకు ఇసుక రవాణాను నిలిపివే యాలని మైనింగ్, ఇరిగేషన్ శాఖలకు రూ 25 కోట్ల చొప్పున జరినామ విధించడం పట్ల చెన్నై ఎన్జీటీ కోర్టుకు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# పంటల బీమా.. రైతులకు ధీమా..

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంపైపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. పంటల బీమాతో రైతులకు ఎంతో ధీమా ఉంటుందని పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ లోని కేడీసీసీ బ్యాంకు సమావేశ మందిరంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంపై ఉమ్మడి జిల్లా వ్యవసాయ అధికారులు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారులు, ఉద్యానవన అధికారులు, ప్రోగ్రెసివ్ రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల వారీగా పంటల వివరాలను వ్యవసాయ అధికారులు జాగ్రత్తగా నమోదు చేయాలని పేర్కొన్నారు. ఫసల్ బీమా యోజన పథకం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పంటలకు నష్టం జరిగినప్పుడు దీని ద్వారా పరిహారం అందుతుందని పేర్కొన్నారు. రైతులు భీమా చెల్లించే అవసరం లేదని, ప్రీమియాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చెల్లిస్తాయని వివరించారు. అధికారులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతులు ఆర్థిక అభివృద్ధి చెందేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఫసల్ బీమా పథకంలో గ్రామం యూనిట్ గా పరిగణిస్తారని చెప్పారు. పంట దిగుబడి ఆధారంగా, వాతావరణ పరిస్థితుల అనుగుణంగా బీమా నిర్ణయిస్తారని తెలిపారు. దీంతో మన జిల్లాలో ఎక్కువగా సన్న కారు, చిన్న కారు రైతులు ఉన్నారని, క్లస్టర్ అప్రోచ్ ద్వారా ఎక్కువ మంది రైతులు లాభపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సూచనలు, సలహాలు ఇవ్వాలని సూచించారు. అలాగే సేంద్రియ వ్యవసాయము ఆధునాతన పద్ధతులపై ఎప్పటికప్పుడు రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం నుంచి వచ్చిన జెడిఏ బాలు నాయక్ పసల్ బీమా యోజన పథకం పై అవగాహన కల్పించారు. మాస్టర్ ట్రైనర్లు మమతా, ప్రతిభ, భూంరెడ్డి ఈ పథకంపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సిపివోలు కొమురయ్య, పిబి శ్రీనివాస్ పూర్ణచందర్రావు, షబానా సుల్తానా, ఉద్యానవనాధికారులు బి శ్రీనివాసు, జ్యోతి, ప్రతాప్ సింగ్, శ్రీ జగన్మోహన్ రెడ్డి, ఆయా జిల్లాల వ్యవసాయ అధికారులు బత్తుల శ్రీనివాస్, ఆదిరెడ్డి, భాస్కర్, వాణి, ఏడిఏలు, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యానవన అధికారులు, ప్రోగ్రెసివ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కేడీసీసీ బ్యాంకు సందర్శన

కరీంనగర్లోని కేడీసీసీ బ్యాంకును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం సందర్శించారు. సీఈఓ సత్యనారాయణ రావు బ్యాంక్ అధికారులు సిబ్బంది జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు. సీఈవో బ్యాంక్ అధికారులతో మాట్లాడారు. కేడీసీసీ బ్యాంకు, పిఎసిఎస్ ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు దేశంలోనే ఒక రోల్ మాడల్ గా మారిందని, దీంతో అనేక అవార్డులు వచ్చాయని సీఈఓ జిల్లా కలెక్టర్ కు వివరించారు. చొప్పదండి పిఎసిఎస్ దేశంలోనే అత్యుత్తమంగా నిలిచిందని పేర్కొన్నారు. జనరల్ మేనేజర్లు ప్రభాకర్ రెడ్డి, ఉషశ్రీ, పిఎసిఎస్ డెవలప్మెంట్ సెంటర్ రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ, డీజీఎంలు ఏజీఎంలు, పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు......

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో అక్రమంగా ఇసుక, ఇతర గనుల మైనింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం తెలిపారు. జిల్లాలో అక్రమ మైనింగ్ ను అరికట్టేందుకు గట్టి నిఘా పెట్టి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, ఇతర గనుల నుండి అక్రమంగా తరలించడం చట్ట ప్రకారం నేరమని, రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్, మైనింగ్, నీటిపారుదల, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అక్రమ మైనింగ్ నివారణకు కృషి చేయాలనీ అన్నారు. మానేరు నది వద్ద ఇసుక మైనింగ్ కు జిల్లాలో ప్రస్తుతం ఎటువంటి అనుమతి లేదని, మానేరు నది పరివాహక ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుక తరలించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మానేరు నది పరివాహకం వద్ద ఇసుక మైనింగ్ పట్ల ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుందని అప్పటి వరకు అక్కడి నుంచి ఇసుక తీసుకువెళ్లడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. అక్రమ మైనింగ్, ఇసుక రవాణా చేసే వాహనాల యజమానులు, డ్రైవర్లు, ఇతర సిబ్బందిపై కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో అక్రమ మైనింగ్, ఇసుక రవాణా పట్ల ప్రజలు సెల్ నెంబర్ 7995070699 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, వెంటనే అక్రమ మైనింగ్ ఇసుక తరలింపు నిలిపివేసేలా చర్యలు తీసుకుంటూ, అక్రమాలకు పాల్పడుతున్న వారిని చట్టప్రకారం శిక్షించడం జరుగుతుందని తెలిపారు.

# సన్న, చిన్న రైతుల బాగుకై రైతు ఉత్పత్తి దారుల సంఘాలు

**–కిసాన్ జాగరణ్ అధ్యక్షులు పి సుగుణాకర్ రావు**

**02 సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రైతు బాగుపడందే దేశం ఆర్థికంగా ముందుకు పోదని అందులో సన్నా, చిన్నకారు రైతుల బాగుకై కేంద్ర ప్రభుత్వం దేశంలో పదివేల ఎఫ్ పిఓల ఏర్పాటు చేయనున్నానదని బిజెపి సీనియర్ నాయకులు, కిసాన్ జాగరణ్ అధ్యక్షులు పి సుగుణాకర్ రావు బుదవారం కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం చింతకుంట రైతు సంఘ భవనంలో కిసాన్ జాగరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎఫ్ పిఓల నిర్వాహకులు, ప్రగతిశీల రైతుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నారు. దేశంలో 84% రైతులు సన్న, చిన్న కారు రైతులేనని వారి బాగుకై వారిని సంఘటిత పరిచి తమ పంటలకు విలువలను జోడించి వారే మార్కెటింగ్ చేసుకునే సౌకర్యంతో లాభాలు గడించి వారు ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎఫ్ పిఓలను విత్తన, ఫుడ్ ప్రాసెసింగ్, ఆహార ఉత్పత్తుల కంపెనీలతో అనుసంధానం పరచాలని, అదేవిధంగా రైతు పెట్టుబడులైన విత్తన, ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ లను అమ్ముకునే కేంద్రాలుగా, వివిధ పంటల సేకరణ కేంద్రాలుగా వాటిని ఏర్పాటు చేయాలని, అందుకై చట్టాలలో తగు మార్పులు తీసుకురావాలని అన్నారు. రాష్ట్రంలో పాక్స్ లకు ఫర్టిలైజర్ సరఫరా, పంట సేకరణ కల్పించిన విధంగానే,ఎఫ్ పిఓలకు కూడా వాటి అమ్మకం, పంటల సేకరణ జరుపుటకు అనుమతించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని దాదాపు పది ఎఫ్ పిఓల ప్రతినిధులు, 200 లకు పైగా ప్రగతిశీలా రైతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎఫ్ పిఓల మార్కెటింగ్ ఎక్సుర్ట్ డాక్టర్ హేమ సైంటిస్ట్ సిటిఆర్ఐ రాజమండ్రి మాట్లాడుతూ ఎఫ్ పిఓలకు మంచి భవిష్యత్తు ఉందని వారి పంటలకు విలువల జోడింపుకై వారి సంస్థ సహకారం అందిస్తుందని తెలిపారు. పాలమూరు సీడ్స్ ప్రతినిధి డాక్టర్ అప్పారావు, సిగ్నెట్ సీడ్స్ అధినేత డాక్టర్ సుధేశ్ శర్మ మాట్లాడుతూ తమ కంపెనీ ఎఫ్ పిఓల ప్రోత్సాహానికై బై బ్యాక్ కొనుగోలు ఒప్పందాలు చేసుకుంటుందని తెలిపారు. చింతకుంట ఎఫ్ పిఓ అధ్యక్షులు శంకరయ్య మాట్లాడుతూ తాము బియ్యం, మిరపపొడీ, కూరగాయల అమ్మకాలను ప్రారంభించి లాభాలు గడిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ఎఫ్ పిఓల అధ్యక్షులు కూతురు నరసింహారెడ్డి, కమలాకర్ రావు, పురుషోత్తం రావు, పరశురాం గౌడ్, బాపురెడ్డి, వెంకట్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, వేణుగోపాలరావు, రైతు నాయకులు దుర్గం మారుతి, ఇంద్రారెడ్డి, వెంకట్రావు, పరశురాములు పాల్గొన్నారు.

## వైద్యులు గైర్హాజరయితే శాఖాపరమైన చర్యలు

**– డిసిహెచ్ ఎస్. కృష్ణ ప్రసాద్**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని, గ్రామీణులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని, వైద్యులు తమ విధులకు గైర్హాజరయి తే శాఖ పరమైన చర్యలు తప్పవని డిసిహెచ్ ఎస్. కృష్ణ ప్రసాద్ అన్నారు. బుధవారం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని డయాలసిస్, ల్యాబ్, ఫార్మసీ, లేబర్, క్యాజువలిటీ, పలు విభాగాలు, వార్డులను తిరిగి పరిశీలించారు. ఆసుపత్రి ఏవో డాక్టర్ నారాయణ్ రెడ్డి, డాక్టర్ సోమశేఖర్ లను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో అన్ని రకాల శస్త్ర చికిత్సలు చేస్తున్నారని, వైద్యులు 24 గంటల పాటు అందుబాటులో వుంటున్నారన్నారు. రోగుల పరిస్థితిని బట్టి సాధ్యమైనంత వరకు ఇక్కడే చికిత్సలు అందిస్తున్నారని, తప్పని పరిస్థితిలోనే నిబంధనల ప్రకారం వరంగల్ ఎంజీఎం, కరీంనగర్ సివిల్ ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నారని అన్నారు. ఆసుపత్రి కేటాయించిన అన్ని టార్గెట్ లు పూర్తి చేశారన్నారు. వైద్యులు, సిబ్బంది తమ విధులను సక్రమంగా విధులను నిర్వర్తిస్తున్నారని, ఆసుపత్రి సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎ%శీ% ముజామిల్ ఖాన్, వైద్యులు శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, సురేష్, కుమారస్వామి సిబ్బంది పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల వైతాళికుడు బాగ్యరెడ్డి వర్మ

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పితి**

**05 సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అణగారిన వర్గాలకు మెరుగైన విద్యను అందించి విద్యా విప్లవం సృష్టించి అనగారిన వర్గాల వైతాళికుడిగా ప్రసిద్ధిగాంచిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని జిల్లాకలెక్టర్ పమేలా సత్పిత కొనియాడారు.డాక్టర్ భాగ్యరెడ్డి వర్మ 136వ జయంతిని పురస్కరించుకొని బుధవారం మాతశిశు కేంద్రం వద్ద ఎస్సి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ దళిత బాలికల కోసం పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేసి మాహత్మ జ్యోతి రావు పూలే వారసత్వాన్ని కొనసాగించిన మహనీయుడని కొనియాడారు. . సమాజ నిర్మాణానికి అవిరళ కృషిసల్పిన మహనీయుడు భాగ్యరెడ్డి అని అట్టి మహనీయుల జీవిత చరిత్రను బాలబాలికలకు తెలియచెప్పాలని, వారి ఆశలు, ఆశయాలకను గుణంగా ముందుకు సాగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి, తదితరులు పాల్గోన్నారు.

## కరీంనగర్ శ్రీ షిరిడి సాయి భక్త భజన మండలికి దక్కిన అరుదైన అవకాశం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రంలోని అత్యంత మహిమాన్వితం కలిగి భక్తుల పాలిట కొంగుబంగారంగా వెలిసి నటువంటి తెలంగాణ తిరుపతి మరియు రెండవ తిరుపతిగా విరాజిల్లుతున్నటువంటి "స్వర్ణ గిరి " శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు కరీంనగర్ కు చెందిన "శ్రీ షిరిడి సాయి భక్త భజన మండలి" కి భజన ,సత్సంగము, హనుమాన్ చాలీసా చేసే అరుదైన అదృష్టం కలిగింది. దాదాపు గంటన్నర పాటు హరినామ సంకీర్తనలు, ఐదు మార్లు హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని నిర్వహించారు .దాదాపు రోజుకి కొన్ని లక్షలమంది ఆలయాన్ని దర్శించుకుని స్వామివారి కృప కరుణాకటాక్షాలకు పాత్రులౌతున్న ఈ ఆలయంలో మా భజన మండలికి భజన సత్సంగం చేసే అవకాశం దొరకతం నిజంగా అదృష్టమని %ూ%ఆలయ యాజమాన్యానికి%ూ% ముఖ్యంగా మానేపల్లి జ్యువెలరీ రామారావుకి, గోపికృష్ణకి భజన మండలి గౌరవ అధ్యక్షులు నలమాచు చంద్రశేఖర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అత్యంత సుందరమైనటువంటి శ్రీ వేంకటేశ్వర స్వామి పద్మావతి అమ్మవారు అలాగే ఆంజనేయస్వామి ఇలా అనేకనేక మధురానుభూతులతో మేము తిరిగి వచ్చాము అన్నారు. ఈ భజన సత్సంగం కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నలమాచు చంద్ర శేఖర్ ,నలుమాచు రాణి, శ్రీరాముల రాము, దయాసాగర్, హరిణి ,కుడిదిల సతీష్, రామచందర్ ,రాణి ,పద్మ రెడ్డి ,కనకరాజు ,చకిలం స్వప్న దివ్య, అనిత, నల్ల రఘుపతి నల్ల పద్మ ,రమాదేవి ,దాదాపు 24 మంది ఇందులో పాల్గొన్నారు.



## పొలాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**సూర్య, హుజురాబాద్ రూరల్**



తన పొలంలో అక్రమంగా లారీ టిప్పర్లతో మట్టి పోసి నాటును ధ్వంసం చేసిన డిబిఎల్ కంపెనీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామానికి చెందిన రైతు కౌరు లింగారెడ్డి విజ్ఞప్తి చేశారు. పొలాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మండలంలోని సింగాపూర్ గ్రామం శివారులో కౌరు లింగారెడ్డి తన కూతురు భూమిలో వ్యవసాయం చేస్తున్నాడు. అట్టి పొలం పక్కనే జాతీయ రహదారి పనులు జరుగుతున్నాయి. కాగా తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తను నాటు వేసుకున్న భూమిలో అర్ధరాత్రి జాతీయ రహదారి నిర్మాణం కోసం టిప్పర్లతో మట్టి పోసి పొలాన్ని ధ్వంసం చేశారని పేర్కొన్నారు. తన పొలంలో మట్టి పోసి పొలాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని ఫిర్యాదులో కోరారు.

## ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



సామాజికవేత్త భాగ్యరెడ్డి వర్మ 136వ జయంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగా యి. ఈ సందర్భంగా ఆయన సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పాక సతీష్, సొల్లు బాబు, కొలిపాక సమ్మయ్య, రామగిరి అంకుష్, ఆలేటి రవీందర్, సిరిపాటి వేణు, బత్తుల మనోజ్, పుష్పలత, నర్సింగం, పసుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన కెనాన్ వర్క్ షాప్

**సూర్య జమ్మికుంట**




ప్రఖ్యాత కెమెరా కంపెనీ కెనాన్ జమ్మికుంట పట్టణంలో ఫోటోగ్రాఫర్స్ కోసం ప్రత్యేకంగా ఒక రోజు వర్క్ షాప్ ను నిర్వహించింది జమ్మికుంట లోని స్వాతి గార్డెన్స్ లో జరిగిన కేనాన్ వర్క్ షాప్ లో కెనాన్ మెంటర్ ధనిషెట్టి రాంబాబు కంపనీ ప్రతినిధి విష్ణురెడ్డి పాల్గొని ఫోటోగ్రాఫర్లకు అరుదైన శిక్షణ అందించారు. కరీంనగర్ జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి కరీంనగర్ వినాయక ఎంటర్ ప్రైజెస్ ప్రతినిధి ఆకాష్ జమ్మికుంట మండల ఫోటో వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతోపాటు పరిసర ప్రాంత ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు. జమ్మికుంట మండల అధ్యక్షులు చిన్నింటి నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి బిట్ల తిరుపతి, గౌరవ అధ్యక్షులు శివన్న, విజయగిరి రాంబాబు ముఖ్య సలహాదారులు శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ అజార్, కార్యదర్శి మోరే జాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ సందీప్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవి, 150 మంది ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు

## పేదవారికి అన్న ప్రసాద వితరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం పలుచోట్ల కూలీ పని చేసుకునే చిరు వ్యాపారాలు చేసుకునే పేదవారికి అన్న ప్రసాద వితంణ చేయడం జరిగింది. సుమారు 200 మందికి నాగశిరోమణి హరీష్, బుక్క మనోజ్ కుమార్ వారి యొక్క సహకా రంతో వారి పెళ్లిరోజు, పుట్టినరోజు సందర్భంగా అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్, హోనురుపు , సాజిద్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## భూసార పరీక్షల ఉపయోగం పై అవగాహన

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం లోని నవాబుపేట గ్రామంలో గ్రామ రైతులకు డబ్ల్యూ. డబ్ల్యూ. ఎఫ్ – నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారి బి. సి. ఐ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గ్రామ రైతులకు భూసార పరీక్షల ఉపయోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కర్త యన్. రమేష్ మాట్లాడుతూ రైతులు ఈ వేసవిలో తప్పకుండ భూసార (మట్టి )పరీక్షలు చేయించుకోవాలని, వాటిలో వచ్చిన ఫలితాల ఆధారంగా ఎరువులు వేసుకోవాలని, దీని వల్ల ఎరువుల వినియోగం అవసరం ఉన్నంత వరకే వాడడం వల్ల రైతులకు పెట్టుబడి తగ్గి నేల కాలుష్యం తగ్గుతుందని తెలిపారు. భూసార పరీక్షల కొరకు రైతులు తీసుకొని వచ్చిన మట్టిని రైతు ల సమక్షంలో పరీక్షలు చేసి రైతులందరికి పరీక్షల ఫలితాలు వెంటనే తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సిబ్బంది జితేందరరెడ్డి, శ్రీనివాస్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



సూర్య
దినపత్రిక
www.suryaa.com
జగిత్యాల
గురువారం 23 మే 2024



# ఇంటర్ పరీక్షల నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై జిల్లాలోని ఆయా పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరిండెంట్లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇంటర్ పరీక్ష నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులందరికీ అవసరమైన సౌకర్యాలను కల్పిస్తూ విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చూడాలని విద్యార్థులకు ముందస్తుగానే సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరే విధంగా సూచనలు చేయాలని ఐదు నిమిషాలు లేటు నిబంధన ఉన్నదని ఉదయం పూట విద్యార్థులు 9 గంటలు ఐదు నిమిషాల కంటే ముందుగానే పరీక్షా కేంద్రంలోని తమకు కేటాయించినటువంటి సీట్లో కూర్చోవాలన్నారు. మధ్యాహ్నం పూట జరిగే సెకండ్ ఇయర్ విద్యార్థులు రెండు గంటల 35 నిమిషాల కంటే ముందుగానే తమ కేటాయించిన సీట్ లో కూర్చోవాలని జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. ఉదయము, మధ్యాహ్నము రెండు పూటలు పరీక్షలు ఉన్నాయని ఈ రెండిటి మధ్యన కేవలము రెండు గంటల 30 నిమిషాల సమయం మాత్రమే ఉన్నందున అలర్ట్ గా ఉండి ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొని మధ్యాహ్నం విద్యార్థులకు సరైన సమయానికి ప్రశ్నాపత్రాలను అందించేటట్టుగా ప్రిపేర్ కావాలని అన్ని సెంటర్ల చీఫ్ సూపర్డెంట్ లకు ఆదేశాలు ఇచ్చారు. వైద్య సిబ్బంది ఒక గంట ముందుగానే పరీక్షా కేంద్రాలు రిపోర్ట్ చేసేటట్టుగా చూసుకోవాలని ఎవరైనా అలస్యం అయినట్లయితే సంబంధిత వైద్య అధికారులకు తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో 19 సెంటర్ల చీఫ్ సూపరిండెంట్ లతో పాటుగా జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్ బి.నారాయణ, %ణజుజ% సభ్యులు .వై.రమేష్ బాబు, కే.వేణు పాల్గొన్నారు.







# కొనుగోలు కేంద్రాలు త్వరితగతిన ముగించేందుకు చర్యలు

## - జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సంపత్ రావు

**సూర్య జగిత్యాల**

జిల్లాలో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకోసం జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడం జరుగుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సంపత్ రావు అన్నారు. జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల, జగిత్యాల అర్బన్ మండలం గోపాల్రావు పేట ఐకేపీ కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో ఐకేపీ ద్వారా 137 కేంద్రాలకు గాను 65 కేంద్రాలను పూర్తిస్థాయిలో ముగించడం జరిగిందని,ఇంకో రెండు రోజుల్లో ఇంకా కొన్ని కేంద్రాలు ముగించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఇప్పటివరకు 10.56 లక్షల ధాన్యాన్ని ఐకెపి ద్వారా సేకరించడం జరిగిందని,10800 రైతులకు 134.80 కోట్ల రూపాయలు కూడా వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు. కేంద్రాల్లో స్టాక్ ఉన్న చోట తప్పనిసరిగా నెటింగ్ వేయించాలని దీనివల్ల అకాల వర్షాలు వస్తే ఇబ్బందులు కలగకుండా ఉంటుందని, అందుకోసం కేంద్రం నిర్వహకులు చర్యలు తీసుకోవాలని,రైతులు కూడా సహకరించాలని అన్నారు. కొనుగోలు వివరాలు,ఆన్లైన్ లో నమోదు తదితర అంశాలను వారు పరిశీలించడం జరిగింది. వారితో జిల్లా మార్కెటింగ్ డిపియం జె.డి.మల్లేశం, మండల ఎపియం వి.గంగాధర్, సి సి.లు బి.రవీందర్, పి.సాగర్, వి.ఓ.ఏ.లు రమ, గోవిందా,కమిటీ సభ్యులు,సిబ్బంది, రైతులు ఉన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

## - తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి

**సూర్య మెట్‌పల్లి:-**

వరి ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి కోనుగోళ్ళ ప్రక్రియను వేగవంతం చేసేందుకు తక్షణమే తగు చర్యలు చేపట్టాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . అకాల వర్షాల కారణంగా తడిసిన వరి ధాన్యాన్ని ఏలాంటి షరతులు లేకుండా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కోనుగోలు కేంద్రాల్లో సకాలంలో గన్నీ సంచులను, లారీలను సమకూర్చడంలో జరుగుతున్న జాప్యం కారణంగా రైతులు ధాన్యం రాశుల కుప్పల వద్ద పడిగాపులు కాస్తున్నందున జాప్యాన్ని నివారించేందుకు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ధాన్యాన్ని తూకం వేసిన అనంతరం రైతులకు తక్ పట్టి కోనుగోలు రసీదును తప్పనిసరిగా ఇచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. తప్పు, తాలు పేరిట రైతులను దోపిడీకి గురి చేస్తున్న రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .



# ఏకరూప దుస్తులను సకాలంలో అందివ్వాలి

## - జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సంపత్ రావు

**సూర్య జగిత్యాల**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందించే ఏకరూప దుస్తులను సకాలంలో అందివ్వాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సంపత్ రావు అన్నారు. జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామంలో బుధవారం స్థానిక గ్రామ మహిళ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో తయారు చేస్తున్న ఏకరూప దుస్తుల తయారీ కేంద్రాన్ని వారు సందర్శించి, తయారీ విధనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళల ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేస్తు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఇలాంటి బృహత్తర కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, అందుకోసం మహిళలు ఇంకా ముందుకు రావాలని,ఐకేపీ సిబ్బంది కూడా సహాయ సహకారాలు అందివ్వడం జరుగుతుందని, అలాగే జిల్లా నుండి కూడా సహకారం అందివ్వడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా సిబ్బందిని,మహిళ సంఘాల సభ్యులను అభినందించడం జరిగింది. జిల్లా జీవనోపాధుల డీపీఎం జె.డి. మల్లేశం, ఎపియం వి.గంగాధర్,సి.సి.బి.రవీందర్, వి.ఓ.ఏ.లు రమ, సత్య, వి.ఓ.అధ్యక్షురాలు జ్యోతి, సభ్యురాలు విజయ పలువురు స్వశక్తి మహిళలు ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ వొ

**సూర్య మల్లాపూర్**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎంహెచ్ వొ డాక్టర్ శ్రీనివాస్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. హాస్పిటల్ సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం మండలంలోని ఓబులాపూర్ తండాలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించి క్షయవ్యాధి, సీజనల్ వ్యాధుల పట్ల తండా వాసులకు అవగాహన కల్పించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య పరీక్షలు చేస్తున్నారని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి వాహిని, సబ్ యూనిట్ అధికారి శ్రీధర్, సిహెచ్ వొ రామ్మోహన్, సూపర్వైజర్ శ్రీనివాస్, ఎమ్ఎల్ హెచ్ పి శ్రీకర్ తదితరులు వున్నారు.





# ఆరోగ్య ఉప కేంద్రాల ఆకస్మిక తనిఖీ

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని లింగాపూర్, పెగడపల్లి ఆరోగ్య ఉప కేంద్రాలను జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డి. ఐ. ఓ) సమియొద్దీన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీలో భాగంగా వ్యాధి నిరోధక టీకాల జాబితా ,ఎం సి పి కార్డులు ,అన్ని రకాల ఆరోగ్య సూచికలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు ఏ ఒక్క డోసు తప్పకుండా 100% పూర్తి చేయాలని అధికారులను,సిబ్బందిని ఆదేశించారు.టీకాలు వేసిన తర్వాత ఎం సి హెచ్ పోటర్లలో,యు డబ్ల్యూ ఐ ఎన్ యందు నమోదు చేయవలెనని సూచించారు. కార్యక్రమంలో పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ నరేష్, సాగర్ రావు(హెచ్. ఇ. ఓ), హెల్త్ సూపర్వైజర్ డి. శ్రీనివాస్,అనిల్ కుమార్,జయశీల,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష్మి నృసింహస్వామి కళ్యాణోత్సవం

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల పట్టణము లోని రవీంద్ర రోడ్ లో గల శ్రీ లక్ష్మినృసింహ స్వామి దేవాలయం లో నృసింహ జయంతిని పురస్కరించుకొని పట్టణ పురో హితులు పాలేపు రాము శర్మ వైదిక నిర్వహణలో లక్ష్మి నృసింహ కళ్యాణం నిర్వహించారు . ముందుగా పుణ్యావాచనం కలశ స్థాపన చేసి స్వామివారికి పల పంచామృతాభిషేకం నిర్వహించారు . అనంతరం పురవీధుల గుండా స్వామి వారి పల్లకి సేవ నిర్వహించగ భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జంబర్తి రమేష్ , ఎల్ల మహేష్ , జంబర్తి నరేందర్ భక్తులు పాల్గొన్నారు.



# రాగంపేటలో పేద మహిళలకు చీరల పంపిణీ

**సూర్య చొప్పదండి**



రాగంపేట హనుమాన్ దేవాలయంలో ఆలయ చైర్మన్ నలుమాచు మనోహర్-రాధ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పేద మహిళలకు 101 చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న నలుమాచు రాధ – మనోహర్ దంపతులను పలువురు గ్రామస్తులు సహ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, బొల్లం సరోజన,బైరి వెంకట సాయి,ఎలిగేటి మల్లేశం,దందె వెంకటేష్,నజ్మా, లక్ష్మి,లక్ష్మమ్మ, రాజమ్మ,లింగమ్మ,రాజేశ్వరి, వినోద, కృష్ణమ్మ, పుష్ప, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు

## -మంథని ఆర్డీవో వి.హనుమా నాయక్

**సూర్య, సెంటినరీ కాలనీ**

అక్రమ మైనింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మంథని ఆర్డీవో వి.హనుమా నాయక్ అన్నారు. మంథని డివిజన్ లోని రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, మైనింగ్, నీటిపారుదల, ఇతర శాఖల అధికారులతో ఆర్డీవో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వి.హనుమా నాయక్ మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి అక్రమ మైనింగ్ ను అరికట్టాలని సూచించారు. అక్రమ మైనింగ్, ఇసుక రవాణాపై ప్రజలు సెల్ నెంబర్ 7995070699 కు సమాచారం అందించాలని, మంథని డివిజన్ లో అక్రమంగా ఇసుక, ఇతర గనుల మైనింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని డివిజన్



తహశీల్దార్లను ఆదేశించారు. మంథని డివిజన్ లో అక్రమ మైనింగ్ ను అరికట్టేందుకు గట్టి నిఘా పెట్టి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, ఇతర గనుల నుండి అక్రమంగా తరలించడం చట్ట ప్రకారం నేరమని, రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్, మైనింగ్, నీటిపారుదల, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అక్రమ మైనింగ్ నివారణకు కృషి చేయాలనీ అన్నారు. మానేరు నది వద్ద ఇసుక మైనింగ్ కు జిల్లాలో ప్రస్తుతం ఎటువంటి అనుమతి లేదని, మానేరు నది పరివాహక ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుక తరలించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మానేరు నది పరివాహకం వద్ద ఇసుక మైనింగ్ పట్ల ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుందని అప్పటి వరకు అక్కడి నుంచి ఇసుక తీసుకువెళ్లడానికి వీలు లేదని ఆర్డీవో వి.హనుమా నాయక్ తహశీల్దార్లను ఆదేశించారు. అక్రమ మైనింగ్, ఇసుక రవాణా చేసే వాహనాల యజమానులు, డ్రైవర్లు, ఇతర సిబ్బంది పై కేసులు నమోదు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మంథని తహశీల్దార్ రాజయ్య, రామగిరి తహశీల్దార్ రామచంద్ర రావు, ముత్తారం (మంథని) తహశీల్దార్ సుమన్, అన్ని మండలాల గిర్దవార్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వారసంత లో మజ్జిగ పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని వారసంత లో శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. సూర్య ప్రతాపం అధికంగా ఉన్న కారణంగా వేడిమిని తట్టుకునేందుకు మజ్జిగ ఎంతో ఉపయోగపడుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రామిడి వెంకటేశ్వర్లు, ఎన్.రమేష్, ఎన్.వాణి ,దేవి శ్రీనివాస్, గుండారం రాజయ్య, కే.సమ్మయ్య ,బాలకృష్ణ ,నవీన్, పర్వతాలు పాల్గొన్నారు.

## పర్యవేక్షణ లేకుండానే మట్టి తరలింపు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండలంలోని జూలపల్లి పెద్ద చెరువులో అధికారుల పర్యవేక్షణ లేకుండానే మట్టి తరలింపు ప్రక్రియ కొనసాగుతుందని కమాన్పూర్ మండల బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. తమ దృష్టికి వచ్చిన పలు అంశాలను ఈ సందర్భంగా ప్రస్తావించడం జరుగుతుందన్నారు. మట్టి పూడికతీత పనుల నిర్వహణ ప్రక్రియలో నియమ నిబంధనలు పాటించాల్సి ఉండగా వాటిని ఎంత మాత్రం పాటించడం లేదని ఆరోపించారు. నిబంధనలను పాతర పెట్టి 24 గంటలు పగలు రాత్రి అనే తేడా లేకుండా ఇష్టానుసారంగా మట్టి తరలింపు ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు ఫోన్ చేసినప్పటికి లిఫ్ట్ చేయడం లేదని ఆరోపించారు. ఇక్కడా ఏదైన జరిగిన యెడల అందుకు సంబంధిత అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. నాడు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులు వేలాది లారీలలో ఇసుక, మట్టిని అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని పదే పదే ఆరోపణలు చేశారన్నారు. మరి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నాయకులు చేస్తున్నదేమిటని ప్రశ్నించారు. మంథని నియోజకవర్గంలో ప్రతి నిత్యం వేలాది లారీల్లో ఇసుక, మట్టి అక్రమ రవాణా జరుగతలేదా..? ఇందుకు మంథని - పెద్దపల్లి ప్రధాన రహదారిపై నడిచే లారీలే ఇందుకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. ఈ అక్రమ దందా వ్యవహారంలో ప్రభుత్వంలోని పెద్ద నేతల హస్తం లేనిదే ఇంతా తతంగం నడుస్తుందా..? అని ప్రశ్నించారు. ప్రజలు చూస్తున్నారని.. రాబోవు కాలంలో వారే తగిన గుణపాఠం చెబుతారనిఎ హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో కమాన్పూర్ మండల బీఆర్ఎస్ నాయకులు తాటికొండ శంకర్, గుర్రం లక్ష్మిమల్లు, నీలం శ్రీనివాస్, బొమ్మగాని అనిల్ గౌడ్, తోట రాజ్ కుమార్ లు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్‌పూల్ ప్రారంభం

**సూర్య గోదావరిఖని**



పట్టణంలోని జవహర్ నగర్ సరస్వతీ విద్యా మందిర్ విద్యార్థుల సౌకర్యార్థం నిర్మించిన స్విమ్మింగ్ పూల్ ప్రారంభమైంది. ఈ మేరకు బుధవారం సరస్వతి విద్య మందిర్ అధ్యక్షురాలు సోమారపు లావణ్య అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థుల సర్వాంగీణ వికాసం కోసం ప్రత్యేక విద్యను అందిస్తున్నామని, లైబ్రరీ, స్టేజ్, పార్క్, క్రీడా మైదానం తో పాటు స్విమ్మింగ్ కూడా ఒక భాగమని అన్నారు. మళ్లీ పాఠశాలకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రయత్నం జరుగుతుంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలను సందర్శించి వారి పిల్లల ఉన్నత విద్యకోసం తమ పాఠశాలలో చేర్పించాలని కోరారు. నగరంలోని ప్రముఖులు పాఠశాలకు విరివిగా సహకరిస్తున్నారని అందరి సహాయ సహకరాలతో ముందుకు వెళ్లడం జరుగుతుందని, తమకు సహకరిస్తున్న వారికి లావణ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమం లో పాఠశాల కార్యదర్శి గంధం రవీందర్, ఉపాధ్యక్షులు రాచమల్లు జనార్దన్, జిల్లా సహకార్యదర్శి గోటికార్ శ్రీనివాస్, సభ్యులు రమణారెడ్డి, వేపురి రామన్న, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమ్మర్ క్యాంపు విద్యార్థులు పాల్గొన్నారు.

## అత్యధిక పెళ్లిల మధ్యవర్తికి బంగారు నంది అవార్డు ఎంపికైన రాజు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన రాచకొండ రాజు నంది అవార్డుకు ఎంపికయ్యారు. దీంతో బుధవారం ఆహ్వాన పత్రం రాజుకు అందజేశారు. తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మధ్యవర్తుల సంక్షేమ సంఘం మూడో వార్షికోత్సవం సందర్భంగా రాజును అవార్డుకు ఎంపిక చేశారు. కాగా రాజు పెద్దపల్లి జిల్లాలో అత్యధిక పెళ్లిళ్లు చేయడంతో బంగారు నంది అవార్డుకు ఎంపికయ్యారు. ఈ అవార్డు జూన్ 11న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల మధ్య హైదరాబాద్లోని రవీంద్రభారతిలో అవార్డును అందజేయడం జరుగుతుందని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ అవార్డుల కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మంత్రులు సీతక్క పొన్నం ప్రభాకర్ గౌడ్ తో పాటు రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ ఆర్ కృష్ణయ్య యాదవ్ ఎమ్మెల్యే ముత్త గోపాల్ తెలంగాణ ప్రిన్సిపల్ కార్యదర్శి బుర్ర వెంకటేశం గౌడ్ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు సినీ నటుడు అల్లు అర్జున్ సుమన్ మరియు గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ తదితరులు పాల్గొంటారు.

## నవధాన్యాల సాగుతో భూమి సారవంతం అవుతుంది

**సూర్య ముత్తారం**



నవధాన్యాల సాగుతో భూమి సారవంతం అవుతుంది. నవధాన్యాలను సాగు చేయడం వలన జీవవైవిధ్యం పెరిగి భూమికి ఎంతో మేలు జరుగుతుందని డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ కేశవాపూర్ రైతు ఉత్పత్తిదారుల సంస్థ క్షేత్ర పరిశీలకులు చెల్కల యుగేందర్, రాజశేఖర్ లు తెలిపారు. బుధవారం ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామంలో బిసిఐ క్షేత్ర పరిశీలకులు మాట్లాడుతూ నవధాన్యాలు భూమిలో చల్లిన సుమారు 20 రోజులలో నేలను కలియదున్నడం వలన నత్రజని స్థిరీకరించబడుతుందని, భూసారం పెరుగుతుందని, నేల గుల్లబారి మిత్ర పురుగులు వృద్ధి చెంది జీవవైవిధ్యం పెరగడంలో దోహద పడతాయని, నేలలో తేమ శాతం పెరిగి, మొక్కకు కావాల్సిన పోషకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ పియూ మేనేజర్ సాయి ప్రకాష్ రెడ్డి, రైతులు రాపెల్లి రాజయ్య, మందల కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- జిల్లా పంచాయతీ అధికారి ఆశ లత**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



గ్రామాల్లో పారిశుధ్య పనులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశ లత అన్నారు. మండలంలోని గుర్రా పల్లి, ముత్తారం గ్రామాల్లో నర్సరీ తో పాటు , పంచాయతీ రికార్డులను, డంపింగ్ యార్డ్ లను డిపిఓ పరిశీలించారు. ఈ సందర్భంగా డిపివో మాట్లాడుతూ ట్రాక్టర్ల ద్వారా తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని అన్నారు. వేసవి దృష్ట్యా నర్సరీ లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ పైపు లైన్ ద్వారా ప్రతిరోజు ఇంటింటికి మంచి నీరు అందించాలని అన్నారు.డిపివో వెంట ఎంపీఓ సుదర్శన్, ఏపీవో రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శిలు ఉన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య పెద్దపల్లి రూరల్**



మండలంలోని దేవునిపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి జయంతి ఉత్సవాలలో భాగంగా బుధ వారం ఆలయ అర్చకులు కొండపాక శ్రీకాంతాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి విశేష పుష్పార్చన , అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహిం చారు. నేడు స్వామివారికి నవ కలశ స్నాపనం, తిరుమంజసం, పంచామృ త అభిషేకం, వస్త్ర సమర్పణం, యాదాద్రి నుండి వచ్చిన చందనంతో చందనోత్సవం, మహా నివేదన, తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఓదెల మల్లికార్జున వైన్స్‌లో చోరీ

**సూర్య ఓదెల**

ఓదెల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం దగ్గర ఉన్న మల్లికార్జున వైన్ షాప్ లో మంగళవారం రాత్రి సమయంలో గుర్తు తెలయని దుండగులు వైన్ షాప్ వెనకాల ఉన్న డోర్ ద్వారా లోపలికి ప్రవేశించి కౌంటర్ లో ఉన్న లక్ష 70 వేల రూపాయలు ఎత్తుకెళ్లారు. బుధవారం రోజు ఉదయం యధావిధిగా షాపు తెరువగా వస్తువులు చిందరవందరగా గా ఉండడంతో అనుమానం వచ్చిన షాపు యజమాని కౌంటర్ తెరిచి చూడగా అందులో 1,70,000 చోరీకి గురైనట్లు తెలిసిన యజమాని పోలీసులకు సమాచారం అందించారు. స్థానిక ఎస్సై అశోక్ రెడ్డి సంఘటన జరిగిన ప్రదేశానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. షాప్ యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ రెడ్డి తెలిపారు. త్వరలో నే దొంగలను పట్టుకుని చోరీకి గురైన సొమ్మును రికవరీ చేస్తామన్నారు. అయితే అదే కౌంటర్లు వేరే కవర్లో భద్రపరచిన లక్ష రూపాయల ను వదిలి వెళ్లడం విశేషం కావాలని వదిలేసారా లేకుంటే చూడకుండా వదిలేశారా అనే విషయం తెలియదు.

# ప్రజల కష్టాలను తెలిసిన ఆది శ్రీనివాస్

- వలస కార్మికుల సమస్యలను తీర్చేందుకే దుబాయి పర్యటన
- బీసీ బిడ్డలు విదేశాలకు వెళ్తే బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు ఓర్వడం లేదు
- రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం
- తమ నాయకులపై బీ.ఆర్.ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం
- అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి
- డీసీసీ ఉపాధ్యక్షులు సంగ స్వామి యాదవ్ డిమాండ్

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దుబాయ్ పరిరక్షణ భాగంగా ఎడారి దేశంలో గల్ఫ్ కార్మికులు ఎదుర్కొంటున్న కష్టాలు, వారి స్థితిగతులను తెలుసుకునేందకు, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపులో భాగస్వామ్యమైన గల్ఫ్ కార్మికులకు కృతజ్ఞతలు తెలిపెందుకే తమ నాయకులు ఆది శ్రీనివాస్ దుబాయ్ పర్యటనకు వెళ్ళారని డీసీసీ ఉపాధ్యక్షులు సంగ స్వామి యాదవ్ స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీ.ఆర్.ఎస్ నాయకుల ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. బీసీ బిడ్డలైన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లు విదేశాలకు వెళ్తే బీ.ఆర్.ఎస్. పార్టీ నాయకులు ఓర్వడం లేదని మండిపడ్డారు. తమ నాయకులు ఎక్కడ ఉన్నా వారి ధ్యాస,శ్వాస నియోజకవర్గాలపైనే ఉంటుందని, నియోజకవర్గాలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అటు అధికారులను, ఇటు పార్టీ శ్రేణులను అప్రమత్తం చేస్తూ ఎల్లప్పుడూ నియోజకవర్గ బాగోగులను పర్యవేక్షిస్తున్నారని గుర్తు చేశారు. మొన్నటికి మొన్న శాత్రాజుపల్లిలో పిడుగుపాటుకు గురై మృతి చెందిన శ్రీనివాస్ కుటుంబంతో పాటు నిన్నటికి నిన్న వెంకట్రావుపేట గ్రామంలో ఉపాధిహామీ పనుల్లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన మహిళ కుటుంబానికి అండగా నిలవాలని, ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అటు అధికారులను,ఇటు పార్టీ శ్రేణులను ఆదేశించిన గొప్ప నాయకులు ఆది శ్రీనివాస్ అని, అలాంటి వ్యక్తిని పట్టుకొని పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గంలో తిరగలేక మొఖం చాటేసుకొని ఉన్న చల్మెడ లక్ష్మీ నరసింహా రావు విమర్శించడం సిగ్గుచేటని, తమ నాయకులను విమర్శించే హక్కు ఆయనకు గానీ వారి నాయకులకు గానీ లేదని, గత పదేండ్లతో పాటు, అసెంబ్లీ ఎన్నికల తరువాత నియోజకవర్గానికి దూరంగా ఉంటూ అమావాస్య, పౌర్ణమికి వచ్చి పోతున్న వారు ఎవరో ప్రజలందరికీ తెలుసునని, అలాంటి ప్యారాచూట్ నాయకులకు తమ నాయకులను విమర్శించే స్థాయి కాదని, నిజంగా నియోజకవర్గాన్ని గాలికి వదిలేసింది ఎవరో అందరికి తెలుసునని అన్నారు. రైతులపై, రైతుల కష్టాలపై పూర్తి అవగాహన కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, గత పదేండ్లలో ఏనాడు రైతు రుణమాఫీ చేయలేని బి.ఆర్.ఎస్ పార్టీ రైతుల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రుణమాఫీ చేస్తే, ఆయన స్ఫూర్తితో నేడు ప్రజాపాలనలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం రుణమాఫీ చేసేందుకు సిద్ధంగా ఉందని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమం కొరకు పరితపించే తమ నాయకులపై బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు చేసిన అర్ధంపర్ధం లేని వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాంపల్లి మాజీ సర్పంచ్ బండ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ బాలరాజ్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నాగుల నర్సయ్య, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, అంబాటి చందు తదితరులు పాల్గొన్నారు.

## కారు డాక్టర్ మొబైల్ అప్లికేన్ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది

**సూర్య, వేములవాడ**



దుబాయ్ లోని ఆదాన్ గ్రూప్ ఆఫ్ కంపెనీ కి చెందిన సాయకి కార్ డాక్టర్ మొబైల్ యాప్ అప్లికేషన్ ను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.

## అనుమతులు లేకుండా తరలిస్తున్న మట్టి టిప్పర్లు సీజ్

**సూర్య-పెద్దపల్లి రూరల్**



కమాన్ పూర్ మండలం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న చెరువు మట్టి టిప్పర్లను బుధవారం మండలంలోని రాఘవపు రం సమీపంలో తహసిల్దార్ రాజకు మార్ పట్టుకుని సీజ్ చేశారు. పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య ఆదేశాల మేరకు పెద్దపల్లి తహసిల్దార్ , సిబ్బంది తో రాఘవాపురం వద్ద ఎనిమిది మట్టి టిప్పర్లను అదుపులోకి తీసుకున్నారు. దీనిపై విచారించగా వారి వద్ద ఎలాంటి ధ్రువపత్రాలు లేవు. అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని తహసిల్దార్ రాజ్ కుమార్ హెచ్చరించారు.

## విశ్వాసం గల జంతువు పై విశ్వాసం చాటుకున్న సిరిగిరి రాములు

**- వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రోటోకాల్ పర్యవేక్షకులు : సిరిగిరి శ్రీరాములు**

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రో టోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాము లు ఓ మూగ జీవి విశ్వాసం గల జంతు వు (శునకం) పార్థీవ దేహాన్ని రోడ్డుపై నుండి తీసివేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.. కరీంనగర్-వేములవాడ రహదా రిపై శునకాన్ని మంగళవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మృతి చెందింది. దీంతో అటుగా నాంపల్లి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించి వస్తున్న రాజన్న ఆలయ ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు మృతి చెందిన శునకం మృతదేహాన్ని రోడ్డు పై నుంచి పక్కన వేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆలయ అధికారి చేసిన పనికి జంతు ప్రేమికులు,పట్టణ వాసులు,ప్రయాణికులు ప్రశంసిస్తున్నారు.

## ఘనంగా భూనీల సమేత శ్రీలక్ష్మీనృసింహస్వామి కళ్యాణోత్సవ వేడుకలు

**- అధిక సంఖ్యలోహాజరైన భక్తులు**

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రాజన్న అనుబంధ ఆలయమైన నాంపల్లి శ్రీ లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,శ్రీ భూనీల సమేత శ్రీ లక్ష్మీనృసింహ స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై, స్వామివారి కృపా కటాక్షాలకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

## వంతెన పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**- మాజీ సర్పంచ్ అక్కెనపెల్లి జ్యోతి కరుణాకర్..**

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం స్థంభం పల్లి గ్రామంలో గంజీవాగు వద్ద నిర్మిస్తున్న హైలెవల్ వంతెన పనులను బుధవారం పరిశీలించి న మాజీ సర్పంచ్ అక్కెనపల్లి జ్యోతి కరుణాకర్. వారు మాట్లాడుతూ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని,చిన్న పాటి వర్షం కురిసిన నీటి ప్రవాహం ఉధృతం పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా మారి ప్రయాణికుల కు,రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయాని సంబంధింత అధికారుల తో మాట్లాడి పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను కోరారు.

## మంజుల వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రానికి చెందిన పిట్టల మంజుల ప్రమాదవసత్తులో రెండు కాళ్లు విరుగగా ఆమె వైద్య ఖర్చుల కొరకు చెందుర్తి మండల కేంద్రంలోని స్థానిక పురగిరి క్షత్రియ పెరిక సంఘం అధ్యక్షులు మార్త మల్లేశం 5000 రూపాయలు అలాగే మల్యాల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈర్ల పల్లి రాజు 5000 రూపాయలు బుధవారం రోజున మంజులకు అందజేసి మనసున్న మహారాజులుగా నిలిచారు ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మహమ్మద్ అజీమ్ ముదిరాజు సంఘ నాయకులు మంజుల కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు

## విద్యుత్ సర్క్యూట్‌తో ఇంట్లో అగ్ని ప్రమాదం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని బీట్క్ లచ్చయ్య ఇంట్లో వాసింగ్ మిషన్ లో విద్యుత్ షాట్ సరక్యూట్ వలన మంటలు చెలరేగి అగ్ని ప్రమాదం జరిగింది గ్రామ ప్రజల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బిటుకు లచ్చయ్య కుటుంబం వేరే గ్రామానికి వెళ్లడంతో బుధవారం మధ్యాహ్నం షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంటిలో మంటలు చెలరేగడంతో అగ్ని ప్రమాదం జరిగింది దీంతో ఇంట్లో ఉన్నటువంటి సామాగ్రి పూర్తిగా మంటలతో అంటుకోవడం జరిగింది విషయం తెలుసుకున్న చుట్టుపక్కల వాళ్ళు గమనించి అప్రమత్తమై మంటలు చల్లార్చి చూడగా షార్ట్ సర్క్యూట్ ద్వారానే ఇంటిలో మంటలు చెలరేగాయని తెలిపారు దీంతో ఆ కుటుంబానికి దాదాపు లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగిందిని తెలిపారుబాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక ప్రజలు కోరారు

## ఇంచార్జి మండల విద్యాధికారిగా దూస రఘుపతి

**సూర్య,వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ అర్బన్, రూరల్, ముస్తాబాద్, ఇల్లంతకుంట,గంభీరా వుపేట్ మండలాల ఇంచార్జి ఎంఈఓ (మండల విద్యాధికారి) గా దూస రఘుపతిని నియమిస్తూ బుధవారం జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో వేములవాడ అర్బన్, రూరల్, ముస్తాబాద్, ఇల్లంతకుంట, గంభీరావుపేట్ మండలాల విద్యాధికారిగా పని చేసిన బన్నాజీ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినందున సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఆయన విధులు నిర్వహించిన మండలాలకు ఇంచార్జి ఎంఈఓగా, సిరిసిల్ల ఎంఈ ఓ గా విధులు నిర్వహిస్తున్న దూస రఘుపతిని నియమించారు.

## దేవస్వామి ని పరామర్శించిన మనోహర్ రెడ్డి

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి కి చెందిన దేవస్వామి రోడ్డు ప్రమాదంలో గాయపడగా, వారిని ఆసుపత్రికి వెళ్లి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితులను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పరామర్శలో ఆయన వెంట గుడిసె అనిల్,మహేష్,విజయ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

### అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనులు

# నూటికి నూరు శాతం పూర్తి కావాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పాఠశాలలో ఎటువంటి లోపాలు లేకుండా విద్యార్థులకు అన్ని వసతులు, సౌకర్యాలతో కూడిన విద్యను అందించే దిశగా ప్రభుత్వం చేపడుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు నూటికి నూరు శాతం పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ పమేలా సతపతి అధికారులను ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో విద్యాశాఖ, ఆర్ అండ్ బి., ప్రత్యేకాధికారులతో అమ్మ ఆదర్శపాఠశాల అభివృద్ధి పనుల ప్రగతి, మంచినీటి సరఫరా, విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తొ కలిసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్షించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ పాఠశాలలను బడిబాట కార్యక్రమం కొరకు ముందుగానే సంసిద్ధంగా ఉండాలన్నారు. జిల్లాలో 345 పాఠశాలల్లో అమ్మఆదర్శపాఠశాల పనులకు శ్రీకారం చుట్టగా కొన్ని పాఠశాలలో పనులలో నిర్వహించే పనులలో విద్యాశాఖ అధికారుల ప్రమేయం ఉండడం లేదని, పనులను పూర్తిచేయడంలో అధికారులు పూర్తి నిబద్ధతతో వ్యవహరించాలని ఆమె సూచించారు.మొదటి ప్రాధాన్యతగా మౌలిక సౌకర్యాలైన మంచి నీరు, టాయిలెట్స్ మరమ్మత్తులు, విద్యుత్తు పనులను చేపట్టి సత్వరం పూర్తయ్యేలా మండల ప్రత్యేక అధికారుల నిత్యం



పర్యవేక్షించాలని ఆదేశించారు.పనుల్లో ఖచ్చితమైన నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. పాఠశాల గదులు, ప్రాంగణాలు ఆక్రమణకు గురికాకుండా నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. అమ్మఆదర్శ పాఠశాల పనుల కొరకు నిధులను సమకూర్చడం జరిగిందని, వాటిని సక్రమంగా వినియోగించి చేపట్టిన పనులు, తద్వారా వినియోగించిన నిధుల వివరాలను యంఈఓ లు, హెచ్.ఎం. లు ధృవీకరించాలని ఆదేశించారు. అదేవిధంగా పనుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఎంతమాత్రం ఉపేక్షించనని హెచ్చరించారు. ప్రభుత్వం సంకల్పించి చేపడుతున్న పాఠశాలల అభివృద్ధి పనులను మీకు సంబంధించినవి గానే భావించాలని అప్పుడే నిర్దేశించుకున్న విజయాన్ని సాధించగలమని పేర్కొన్నారు. పాఠశాలల్లో చేపట్టే ప్రతి పని అది ఎంత వరకు పూర్తిచేయడం జరిగింది అనే వివరాలను రికార్డులలో నమోదు చేయాలని ఆదేశించారు. పాఠశాల అభివృద్ధి కొరకు జరిగే ప్రతి పనిని తమ స్వంత పనిగా బావించి ప్రదానోపాద్యాయులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. విద్యార్థిని విద్యార్థులకు సంబంధిత పాఠశాలలో తీసుకున్న కొలతల ఆధారంగా ఎకరూప దుస్తుల తయారు కావాలని వాటిని హెచ్ ఎం లు పర్యవేక్షించాలని. దుస్తుల తయారీలో నాణ్యతను తప్పక పాటించాలని ఆయన సూచించారు. జూన్ 10 లోగా పనులు పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆమే అధికారులకు సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, అమ్మఆదర్శ పాఠశాలలకు సంబంధించిన ప్రతి పనిని రికార్డులలో నమోదు చేయాలన్నారు. వేసవి సెలవులు పూర్తిచేసుకొని తిరిగి పున:ప్రారంభం అయ్యే నాటికి ఏ పని పెండింగ్ లేకుండా ఉండాలన్నారు. సివిల్ త్వరగా పనులు పూర్తిచేసినట్లయితే, పెయింటింగ్ పనులు ఎజేన్సీలు చేపడతాయని తెలిపారు. పాఠశాలల వద్ద బయో ఫెన్సింగ్ చేపట్టాలని తెలిపారు. పాఠశాలలు, స్థలాలు అన్యాక్రాతం కాకుండా పకడ్బందీగా వ్యవహరించాలని ఆదేశించారు. ఇంకా ఏవైన సమస్యలు ఉన్నట్లయితే మా దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓ జనర్దన్ రావు, ఈఈ ఆర్ అండ్ బి శ్రీనివాస్, ప్రత్యేకాధికారులు, విద్యాశాఖ అధికారులు పాల్గోన్నారు.



## ధాన్యం టెండర్ లో ప్రభుత్వం అక్రమాలకు. పాల్పడుతుంది

**- రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ధాన్యం టెండర్ లో ప్రభుత్వం అక్రమాలకు. పాల్పడుతుందని రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ఆరోపించారు. బుధవారం కరీంనగర్ లో రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ విలేకరుల సమావేశాన్ని ఎర్పాటు చేయడం జరి గింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం విక్రయానికి గాను రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు పిలిచింది. నిబంధనల ప్రకారం మూడు నెలల్లో సంబంధిత కాంట్రాక్టర్ ధాన్యాన్ని మిల్లర్ నుంచి గోదాముల నుంచి లిఫ్ట్ చేయాలి.కానీ ఇప్పటివరకు రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కూడా లిఫ్ట్ చేయలేదు .దాన్యం ఇస్తాను తీసుకెళ్లండి అంటే తీసుకెళ్లకుండా డబ్బులే కావాలని డిమాండ్ చేస్తున్నారు.దీని వెనుక కాంగ్రెస్ ప్రభుత్వం లోని పెద్దల ఆస్తం పలువుర మంత్రుల హస్తం కూడా ఉందని అన్నారు.ఎందుకంటే దాదాపు క్వింటాలకు 16 రూపాయలు ఎక్కువ మొత్తంలో అడుగుతున్నారు ఆ లెక్కన 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పరిశీలిస్తే దాదాపు 750 కోట్ల కుంభకోణం ఇందులో దాగి ఉంది .ఇదంతా ప్రభుత్వ పెద్దలే నడిపిస్తున్నారు ఎవరైనా మిల్లరు అడిగిన డబ్బులు ఇవ్వడానికి ముందుకు రాకపోతే వాళ్లపై విజిలెన్స్ దాడులు ఇతర రకరకాల దాడులు చేపి స్తున్నారు. అంతేకాదు నిబంధనల ప్రకారం లిఫ్ట్ చేయని కాంట్రాక్టర్ పై ప్రభు త్వం ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా సంబంధిత కాంట్రా క్టర్కు మళ్ళీ ఎక్స్టెన్షన్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు. దీని వెనుక భారీ కుంభకోణం దాగి ఉంది నిబంధనల ప్రకారం ధాన్యం లిఫ్ట్ చే యని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవడంతో పాటు అతని బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.ధాన్యం లిఫ్ట చేయకపోవడం వల్ల చాలా మిల్లుల్లో స్థలం లేక మిల్లర్లు చేతులెత్తేసే పరిస్థితి ఉంది. అదే జరుగుతే మార్కెట్లో ధాన్యం ఎక్కడికెక్కడ నిలిచిపోయే అవకాశం ఉంది ప్రభుత్వం వెంటనే స్పందిం చాలని డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుంజపడుగు హరి ప్రసాద్, కెమసారం తిరుపతి, తూల భాస్కర్ రావు, జయంత్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో నడవాలి

**- అదనపు కలెక్టర్ దివాకర**

**సూర్య జగిత్యాల**



బాలబాలికల విద్య కోసం ఎన్నో కార్యక్రమాలను రూపొందించి అమలు పరిచిన భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో మనమందరం నడవాలని జగిత్యాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. ఎస్. దివాకర అన్నారు. భాగ్యరెడ్డి వర్మ 136 వ జయంతి సందర్భంగా ఐడిఓసిలో బుధవారం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిజాం పాలనలో సమాజంలోని రుగ్మతలను పారద్రోలెందుకు బాలికల విద్య, మూడ నమ్మకాలకు వీరోచితంగా పోరాటం చేశారని అన్నారు. హరిజనుల కోసం ఎన్నో కార్యక్రమాలను చేపట్టి హరిజనోద్ధరుడిగా పేరు సంపాదించారు. వెంకయ్య, రంగమాంబ దంపతులకు మే 22, 1888 రోజున రెండవ సంతానంగా భాగ్యరెడ్డి జన్మించారని అన్నారు. ఆయన విద్యాభ్యాసం అనంతరం సమాజంలోని రుగ్మతలను పారద్రోలెందుకు బాలికల విద్యాభ్యాసానికి జననేత్ర మండలిని స్థాపించి మొట్టమొదటి పాఠశాలను 1910 లో స్థాపించారని తెలిపారు. అంటరానితనం నిర్మూలనకు మాన్య సంఘం ఏర్పాటు చేసి వారిని చైతన్య పరిచే విధంగా సాహిత్యం, హరికథలు, ఉపన్యాసాలను ఇవ్వడం జరిగిందని అన్నారు. భజన మండళ్లు, రీడింగ్ రూమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆయన కాలంలోనే జోగిని వ్యవస్థను నైజాం ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందని అన్నారు. ఆయన చేసిన కృషిని గుర్తించి ఆర్య సమాజ్ వారు వర్మ అనే బిరుదును ప్రధానం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి సాయిబాబా, ఎస్సీ కార్పొరేషన్ ఈడి. లక్ష్మీ నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీధర్, మైనింగ్ ఏడి జై సింగ్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ కార్యాలయం వివిధ విభాగాల పర్యవేక్షకులు, వివిధ కార్యాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

**- కలెక్టర్ ముజామిల్ ఖాన్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జూన్ 9న నిర్వహించు గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ తో కలిసి జూన్ 9న ఉదయం 10-30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించు గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్ష నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న 6098 మంది అభ్యర్థుల కోసం 14 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, పరీక్షా కేంద్రాలలో సంబంధిత అభ్యర్థులకు సరిపడ అవసరమైన మేర వసతులు కల్పించాలని, ఫర్నిచర్, టాయిలెట్స్, త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చూడాలని తెలిపారు. పరీక్షల కంటే ఒకరోజు ముందు రూట్ అధికారులు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు, పోలీస్ అధికారులు సంయుక్తంగా ప్రశ్నాపత్రాల తరలింపు రూట్



లను తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఓఎంఆర్ షీట్ పై ముందు గానే అభ్యర్థి వివరాలు ప్రింట్ అయి వస్తాయని, వాటిని సంబంధిత అభ్యర్థులకే అందించేలా చూడాలని అన్నారు. పరీక్షా కేంద్రం ప్రాంగణంలోకి సెల్ ఫోన్ అనుమతి ఉండదని, అభ్యర్థులు ఎవరు సెల్ ఫోన్ తీసుకుని రావడానికి వీలులేదని , ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బందికి సైతం సెల్ ఫోన్ అనుమతి ఉండదని, ప్రతి పరీక్షా కేంద్రం ప్రాంగణంలో సెల్ ఫోన్ డిపాజిట్ ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేసి, పరీక్ష నిర్వహణ సిబ్బంది, అభ్యర్థుల ఫోన్ లు భద్రపరచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అభ్యర్థుల బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకునేందుకు వీలుగా అవసరమైన మేర ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు ఒక రోజు ముందుగా వెళ్లి పరీక్షా కేంద్రాన్ని ధృవీకరించుకోవాలని, బయోమెట్రిక్ హాజరు నమోదు దృష్ట్యా 9 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉంటుందని, ఎట్టి పరిస్థతుల్లో 10 గంటల తర్వాత పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండదని, అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు, బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్ తీసుకొని రావాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్ష నిర్వహణకు సంబంధించి ప్రశ్నపత్రాల తరలింపు పోలీసుల పర్యవేక్షణలో జరగాలని, ప్రతి అంశం సీసీ కెమెరాలో రికార్డు అయ్యే విధంగా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ లు హనుమా నాయక్, బి.గంగయ్య, ఏ.సి.పి. క్రిష్ణ, డి.ఈ.ఓ. - డి.మాధవి, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, చీఫ్ సూపరింటెండెంట్ లు, మునిసిపల్ కమిషనర్ లు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భీరన్నకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణ శివారులోని సిర్సపల్లి క్రాస్ రోడ్ వద్ద గల భీరన్న దేవాలయంలో హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి బుధవారం భీరన్న దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 16 నుండి భీరన్న దేవాలయంలో భీరన్న కళ్యాణ ఉత్సవాల కార్యక్రమం జరుగుతున్న నేపథ్యంలో బుధవారం భీరన్న, కామరతి లకు నాగవెల్లి జరుగుతున్న సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. ప్రజలను చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ప్రతాప తిరుమల్ రెడ్డి, మక్కపల్లి కుమారస్వామి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి, యాదవ సంఘం ప్రెసిడెంట్ బద్దుల రాజ్ కుమార్, ఉత్సవ కమిటీ చైర్మన్ సింగరవేణి సమ్మయ్య, కమిటీ సభ్యులు తొర్రి చిన్న సమ్మయ్య, భాషబోయిన సదానందం, భాషబోయిన ఓదెలు, గంద్రకోట రమేష్, సారయ్య, మక్కపల్లి రమేష్ పాల్గొన్నారు.



## 36 వారాలుగా వైభవంగా కొనసాగుతున్న
# హనుమాన్ చాలీసా పారాయణం

- పిల్లల్లో కూడా ఆధ్యాత్మిక దిశగా ప్రేరేపించాలి
- వేములవాడ హిందూ ఉత్సవ సమితి

సూర్య, వేములవాడ టౌన్




రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ హిందూ సమితి ఆధ్వర్యంలో గత 36 వారాలుగా హనుమాన్ చాలీసా పారాయణాన్ని దిగ్విజయంగా నిర్వహించారు
వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర ఆలయంలో కొలువైన శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో వేములవాడ హిందూ ఉత్సవ సమితి వారి ఆధ్వర్యంలో విజయవంతంగా 36 వ మంగళవారం సామూహిక హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినదని,హిందూ ఉత్సవ సమితి సభ్యులు వెల్లడించారు. ఈ సంద6వారు మాట్లాడుతూ వేసవి సెలవులను పురస్కరించుకొని ఇంట్లో ఉంటున్న పిల్లలకు ఆధ్యాత్మిక దిశగా పౌరాణిక గాధలను,హిందూ మతం ఔన్నత్యాన్ని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి హనుమాన్ చాలీసా ను పఠించారు. అనంతరం హిందూ ఉత్సవ సమితి సభ్యులు కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేయడం జరిగినది.

## పందిళ్ళలో ఈనెల 24 శుక్రవారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

సూర్య కాల్వ శ్రీరాంపూర్

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామంలో సాంబమూర్తి ఆంజనేయస్వామి శివ పంచాయతనం దేవాలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి

సూర్య, సెంటినరీ కాలనీ



కమాన్పూర్ మండలం పరిధిలోని గృహ, వ్యవసాయ, పరిశ్రమలకు సంబంధించిన విద్యుత్ సరఫరాలో విద్యుత్ అంతరాయం తో పాటు రైతులు పంట పొలాల వద్ద ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు కోసం డీడీలు కట్టినప్పటికి పనుల్లో జాప్యం, 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఆర్హులైన వారిలో కొంతమందికి మాత్రమే వస్తుందని, గ్రామాల్లో విద్యుత్ లూప్ వైర్లతో పాటు తదితర సమస్యలను పరిష్కరించే దిశగా తగు చర్యలు తీసుకోవాలని కమాన్పూర్ మండల బీఆర్ఎస్ నాయకులు ట్రాన్స్ కో ఏఈ రాజేంద్రకుమార్ కు బుధవారం వినతి పత్రం అందజేశారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిస్కరిస్తున్నామని, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే పరిశీలించి వాటిని సత్వరం పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ఏఈ హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు గుర్రం లక్ష్మిమల్లు, తాటికొండ శంకర్, నీలం శ్రీనివాస్, బొమ్మగాని అనిల్ గౌడ్, తోట రాజ్ కుమార్ ఉన్నారు.

## కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ గా.. అవకాశం కల్పించాలని ప్రచారం

సూర్య, సెంటినరీ కాలనీ



స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల కాకముందే.. రిజర్వేషన్లు ఖరారు కాకముందే.. అప్పుడే గ్రామాల్లో స్థానిక ఎన్నికల్లో తమకు అవకాశం ఇవ్వాలంటూ అభ్యర్థిస్తూ.. ప్రచార పర్వానికి కొందరు నాయకులు శ్రీకారం చుడుతున్నారు. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన రాణవేణ లక్ష్మీనారాయణ బాండ్ పేపర్ పై తనకు సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే, తాను అమలు చేసే హామీలను పేర్కొన్నారు. ఆ బాండ్ పేపర్లను ప్రజలకు అందజేస్తూ ప్రచారం చేస్తున్నారు.

## బీరప్ప పట్నాలలో ఘనంగా నాగేల్లిపట్నం అగ్నిగుండాలు

సూర్య, చొప్పదండి



కురుమ యాదవుల ఆరాధ్య దైవం బీరప్ప దేవునికి ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించుకుంటారు. బీరప్ప మహంకాళి ఉత్సవాల్లో భాగంగా బుధవారం చొప్పదండి పట్టణంలోని బీరప్ప ఆలయంలో అత్యంత వైభవంగా నాగేల్లిపట్నం ఘనంగా జరిగింది. బీరప్ప, మహంకాళి, కామారతి వేషధారణలతో కుల పెద్దలు అలరించారు. ఈ మేరకు ఈనెల 16వ తేదీన పోచమ్మ బోనాలతో ప్రారంభమైన బీరప్ప ఉత్సవాల్లో పాలాభిషేకం, గంగా బోనం, వీర గందాలు, సుంకుపట్టుట, పెద్ద బోనం, లగ్గంపట్నం, జోగు తిరుగుట, బోనాలు, నాగెల్లిపట్నం ఉత్సవాలు ఇప్పటివరకు అత్యంత వైభవంగా కన్నుల పండుగ పెద్ద ఎత్తున కుల బాంధవులు తరలివచ్చి అంబరాన్ని అంటిన సంబరాలతో బీరప్ప ఉత్సవాలు నిర్వహించారు.వారం రోజులపాటు ఆలయ ఆవరణలో చలువ పందిళ్ళు వేయగా వివిధ వేషాధారణలతో ఒగ్గు కళాబృందం బీరప్ప కథను చెప్పడంతో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కథను విని ఆలరించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మే 24 నుండి ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు..

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

24వ తేదీ నుండి జరగబోయే ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన బుధవారం తెలిపారు.జిల్లాలో మొత్తం 16 సెంటర్లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు, రామగుండం పరిధిలో 4, పెద్దపల్లి పరిధిలో 4, మంథని పరిధిలో 2, సుల్తానాబాద్ పరిధిలో 2, శ్రీరాంపూర్, ధర్మారం, జూలపల్లి, ముత్తారం పరిధిలో ఒక్కొక్క పరీక్షా కేంద్రం చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు సుమారు 3196, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 2314 మంది పరీక్షలకు హాజరవుతారన్నారు.మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, రెండవ సంవత్సర విద్యార్థులకు సాయంత్రం 2-30 నుండి 5-30 వరకు పరీక్షలు ఉంటాయని, ప్రతి పరీక్షా కేంద్రానికి నియమించిన చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరా, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ సౌకర్యం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.పరీక్షల నిర్వహణకు ఒక జిల్లా పరీక్షల కమిటీ, రెండు సెట్టింగ్స్ స్క్వాడ్స్, ఒక ఫ్లేయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసి, ప్రతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసుకునే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన తెలిపారు.

## దళిత వైతాళికుడు.. భాగ్యరెడ్డి వర్మ

- జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి

సూర్య తిమ్మాపూర్



దళిత జనోద్ధరణకై,వారి హక్కుల సాధనకై, హిందూ సమాజ పరిరక్షణకై జీవిత చరమాంకం వరకు పోరాడి, ఎందరికో మార్గదర్శకుడుగా నిలిచిన మహోన్నతమైన వ్యక్తి తెలంగాణ ముద్దుబిడ్డ భాగ్యరెడ్డివర్మ అని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి కొనియాడారు.బుధవారం ఆయన 136 వ జన్మదినం పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం కారణంగా తన జాతిజనులు సామాజిక వివక్షతకు గురవుతూ నాటి హిందూ సమాజంలో అస్పృశ్యులుగా అవమానాలు పొందడం ఆయనకు చాలా బాధ కలిగించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని వాటిని రూపుమాపాలని తాము అంటరానివారం కాదని ఈ దేశమూలవాసులైన ఆది హిందువులమని మేల్కొల్పిన మహనీయుడు అని అన్నారు. అంతేకాకుండా దళితుల దుస్థితికి వారి అవిద్య,అజ్ఞానం,ఉదాసీనత కారణమని గ్రహించి ఆది హిందువుల మూఢ నమ్మకాలకు,సాంఘిక దురాచారాలకు బలికావడం వలన తన జాతి జనులలో చైతన్యం తీసుకువచ్చి వారిలో సామాజిక వికాసం కలిగించే విధంగా ఎన్నో సామాజిక సంస్కరణోద్యమాలు మొదలుపెట్టి, దళిత జాతి హక్కులకై,వారి ఉన్నతికి కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు.

## దళిత యువకుడు భరత్ పై ముస్లిం మతోన్మాదులు దాడి చేయడాన్ని ఖండిస్తున్నాము

- జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి నేతలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి



దళిత సామాజిక వర్గానికి చెందిన భరత్ పై కొంతమంది ముస్లిం మతోన్మాదులు దాడి చేయటాన్నిజాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి నాయకులు తీవ్రంగా ఖండించారు. బుధవారం కరీంనగర్లోని ప్రెస్ క్లబ్లో చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్ఐఎం పార్టీ మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ షమీ నివాసంలో దళిత యువకుడు భరత్ పై విచక్షణారహితంగా దాడి చేశారన్నారు. దళిత యువకుడు పై దాడి చేసే హక్కు ఎవరిచ్చారని, ఇలాంటి దాడులకు పాల్పడే ఉన్మాదులకు వత్తాసు పలికే ఎంఐఎంకు చట్టపరంగా తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. భరత్ పై దాడి విషయంలో అబ్బాస్ షమీ ప్రమేయం లేకుంటే అతను ఎందుకు తప్పించుకొని తిరుగుతున్నాడని ప్రశ్నించారు . అబ్బాస్ శమీ అతని అనుచరులే దాడి చేసిరని ప్రత్యక్షంగా సాక్షులు చెప్పిన, ఈ వ్యవహారంతో అబ్బాస్ సమీ ప్రమేయం లేదని ఆయన అనుచరులు ప్రెస్ మీట్ పెట్టడం .. విషయాన్ని పక్కదారి పట్టించడం, కచ్చితంగా దుండగులను కాపాడే ప్రయత్నం లాగా కనిపిస్తుందన్నారు. ఈ విషయంలో ఇట్టి విషయంపై గౌరవ సీపీ పైన మాకు పూర్తి విశ్వాసం ఉందని,నిందితులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షిస్తారని ఆశిస్తున్నామన్నారు.ఈ సమావేశంలో జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తాగు సంతోష్ కుమార్ శేఖర్, శ్రీకాంత్ అనిల్ న్యాయవాది అంజి న్యాయవాది చిరంజీవి దాన కిషోర్ తదితులు పాల్గొన్నారు.

## మహా కుంభాభిషేకం

సూర్య, వీణవంక



వీణవంక మండల కేంద్రంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 108 కలిశాభిషేకాలతో మహా కుంభ అభిషేకం వైభవంగా నిర్వహించడం జరిగిందని ఆల య ధర్మకర్త పాడి రామకృష్ణారె డ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవింద భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.